
ధారూరు మండలంలోని హరిదాస్‌పల్లిలో..


యాలాల మండలంలోని కోకట్ గ్రామంలో ...


బషీరాబాద్ మండలం జీవన్గిలో..

# ‘కారు’ను గుర్తుంచుకోండి

- ఊరూరా బీఆర్‌ఎస్ ప్రచారం
- భారీ మెజార్టీతో కాసానిని గెలిపించాలని పిలుపు

ధారూరు, మే 10 : బీఆర్‌ఎస్ పార్టీ చేవేళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీలో గెలిపించుకోవాలని పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని హరిదాస్‌పల్లి, దోర్నాల్, ధారూరుస్టేషన్, నర్సాపూర్, నాగసముందర్, ధారూరు, మోమిన్‌కలాన్, అంపల్లి, మోమిన్‌ఖుర్దు, రాజాపూర్, నాగారం, అంతారం తదితర గ్రామా ల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాసాని గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయలన్నారు. తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిపై నమ్మకం పోయిందని, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అంజయ్య, రాజుగుప్త, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సంతోశ్‌కుమార్, వెంకటయ్య, రాములు, రవీందర్‌రెడ్డి, చంద్రమౌళి, అంజయ్య, గోవింద్ రాజ్‌గౌడ్, లక్ష్మన్, సుధాకర్ గౌడ్, చెన్నయ్య గౌడ్, గోపాల్ నాయక్, దేవేందర్, మునీరొద్దీన్, శ్రీశైలం, మాణిక్యం, రాములు, నారాయణ, అనంతయ్య, వీరేశం, వెంకటయ్య, సర్వేశం తదితరులు ఉన్నారు.

**యాలాల** : కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శంకర్ అన్నారు. మండల పరిధిలోని కోకట్ గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముస్తఫాలతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని గ్యారెంటీలను అమలు చేసిందో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. కాం గ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో సబ్బండ వర్గాలకు పెద్దపీట వేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. బీసీ పక్షపాతి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంపత్, అశోక్, రాంచందర్ జావిద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


పెద్దేముల్ మండలంలోని బుద్దారంలో..

**బషీరాబాద్:** మండలంలో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రచారంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి, సీనియర్ నాయకులు, గత రెండు మూడు రోజులుగా మండలంలో ప్రతి గ్రామాన్ని తిరుగుతూ స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. జీవన్గి గ్రామంలో వీరారెడ్డి, దస్తయ్యగౌడ్, గ్రామ నాయకులు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన పథకాలను వివరిస్తూ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు.

**దోమ** : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం బొంపల్లిలో ఎంపీటీసీ రాఘవపురం రాములు పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అయినాపూర్‌లో ఎంపీటీసీ అంజి విజయ, గ్రామ అధ్యక్షుడు రుక్మయ్య కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఖమ్మంనాచారం, పాలేపల్లి, దోమ, రాకొండ, గుండాల, దిర్సంపల్లి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటికెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దోమ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, బొంపల్లి మాజీ ఉప సర్పచ్ రఫీక్‌పాష, శ్రీనివాస్, పాష, వెంకటేశ్, నర్సింహులు, రాములు, వెంకటయ్య, శ్రీనివాస్, గుడ్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**మర్పల్లి:** ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మధుకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బూచన్‌పల్లి, జాజిగుబ్బడి తండాలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**పెద్దేముల్** : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ముమ్మరంగా చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహులు గౌడ్, మామిళ్ల వెంకట్, పిల్లి వెంకట్, శ్రీనివాస్, బుద్దారంలో తలారి శ్రీనివాస్, కందనెల్లి తండాలో స్వరూప బాయి, సాగర్, గాజీపూర్‌లో మాజీ సర్పంచ్ తలారి వీరప్ప, లాలు యాదవ్, పెద్దేముల్ తండాలో లక్ష్మణ్‌లు ఉపాధి కూలీలను కలువడంతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీజేపీలు నిరుపేదలకు చేసిందేమిలేదన్నరు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నిరుపేదలను నిండా ముంచిందన్నారు. ఈ నెల 13న జరుగనున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


దోమ మండలంలోని ఖమ్మంనాచారంలో..


మర్పల్లి మండలంలోని బూచన్‌పల్లిలో ...


ధారూరు మండలం చింతకుంట గ్రామంలో..

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : మాజీ ఎమ్మెల్యే ఆనంద్


ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీఆర్‌ఎస్ నాయకులు

ధారూరు, మే 10 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 24, 25, 26 వార్డుల్లో మెతుకు ఆనంద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. కాంగ్రెస్ నేతలు చెబుతున్న అబద్ధాలను ప్రజలెవరూ నమ్మడం లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రామస్వామి, మాజీ ఏఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ లక్ష్మన్, నాయకులు ఫరీద్, వేణు, ముర్తుజా, అలీ, సోషల్ మీడియా అధ్యక్షుడు మల్లేశ్, మల్లికార్జున్, సత్యనారాయణ, సుభాశ్, సత్యం, రాము, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం


తుంకిమెట్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బొంరాస్‌పేట, మే 10 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లడిగే హక్కు లేదని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, రైతుబంధు మాజీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం మండలంలోని తుంకిమెట్లలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతు రుణమాఫీ, మహిళలకు నెలకు రూ.2500లు ఆర్థిక సహాయం, రైతుభరోసా కింద రూ.15 వేల సహాయం, రూ4 వేల పింఛన్ పెంపు వంటి అనేక హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని వారు విమర్శించారు. రైతులు, ప్రజలు బాగుండాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతయ్య, బీఆర్‌ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌గౌడ్, పార్టీ నాయకులు షేక్ జలీల్, మోనాచారి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చౌదర్‌పల్లిలో మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్ నుంచి తిరిగి బీఆర్‌ఎస్‌లోకి..



బషీరాబాద్, మే 10 : కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒంటెద్దు పోకడలు నచ్చక తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు మండలంలో ఏక్మాయ్, కొర్విచేడ్‌తండా కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం రాత్రి బీఆర్‌ఎస్ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్‌రెడ్డి, సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డి సమక్షంలో ఎస్టీ సెల్ నాయకులు చందర్, సంజీవ్, తదితరులు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బషీరాబాద్ గడ్డ బీఆర్‌ఎస్ అడ్డ అని పార్లమెంట్ ఎన్నికల్లో బషీరాబాద్ మండలం నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, రంగారెడ్డి, అశోక్ గౌతమ్, మునిందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో


అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో వాసుచంద్ర

పరిగి, మే 10 : పరిగి మున్సిపల్ పరిధిలోని మల్లెమోనిగూడ, మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను శుక్రవారం వికారాబాద్ ఆర్డీవో ఎఆర్‌వో ఎం.వాసుచంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్‌లలో అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటర్లకు నీడతోపాటు మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మినీ స్టేడియంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆర్‌డీవొ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, పరిగి ఎస్‌ఐ సంతోష్‌లు పాల్గొన్నారు.

### పోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఏర్పాట్లు

కొడంగల్, మే 10 : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ డీఆర్‌సీని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంతో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలు చేసిందేమి లేదు


గిరిజన తండాల్లో ప్రచారం చేస్తున్న రమావత్ సురేందర్ నాయక్ మహరాజ్

పెద్దేముల్, మే 10 : కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆధిపత్యవర్గాల పెత్తందారుల కోసం పనిచేశాయి తప్ప బంజార జాతి బిడ్డల బతుకులు మార్చేందుకు చేసిందేమి లేదని జాగో బంజారా సమాజ్, యాడీబాపుగడ్ దేవస్థాన్ ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు రమావత్ సురేందర్ నాయక్ మహరాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాషాపూర్ తండా, ఎర్రగడ్డ తండా, సిద్దన్నమదుగుతండా, ఓమ్లానాయక్ తండా, తట్టేపల్లి తండా, రచ్చకట్టతండా, జైరాం తండా, అడికిచెర్ల, గుండ్లమడుగు తండా, కందనెల్లి తండా, పెద్దేముల్ తదితర గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బంజారాలను చైతన్య పరిచేలా కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బంజారజాతికి మేలు చేసే పార్టీలు, నాయకులకు మద్దతు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా తండాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను విస్మరించిన కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కులేదు


ప్రచారం చేస్తున్న ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు

పెద్దేముల్, మే 10 : మాదిగలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మాదిగల ఓటు అడిగే హక్కు లేదని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ అన్నారు. మండల కేంద్రంతోపాటు తట్టేపల్లి, గాజీపూర్, బుద్దారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాట్లాడుతూ మాదిగలను, నిరుపేద ప్రజలను దొంగ హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాస్, ఉమాశంకర్, గోపాల్, కోడికృష్ణ, వెంకట్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి


ఎన్నేపల్లిలో బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తాండూరులో రోహిత్‌రెడ్డి, వికారాబాద్‌లో ఆనంద్

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: ఆర్థిక అసమానతలను తొలగించి సాంఘిక దురాచారాలను నిర్మూ లిం చిన వీరశైవుల ఆరాధ్యదైవం, తత్వవేత్త బసవేశ్వరుడి జయంతి వేడుకలు శుక్రవారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా వైభవంగా జరిగాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి, మండల పరిధిలోని ధ్యాచారం గ్రామంలో అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసన సభ్యుడు గడ్డం ప్రసాద్‌కుమార్ బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తాండూరులో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్‌కుమార్, రాష్ట్ర బీసీకమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, బీసీ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కృషితో అధికారికంగా బసవేశ్వరుడి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు, పట్టణ పురప్రముఖులు పాల్గొన్నారు. వికారాబాద్‌లో బసవేశ్వరుడి విగ్రహానికి బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పూలమాల వేశారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ అసుపత్రిలో వీరశైవ లింగాయత్ లింగబలిజ జిల్లా యువదళ్ ఆధర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మర్పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, జిల్లా నాయకులు సుబాశ్ యాదవ్, లింగ బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు. బొంరాస్‌పేట మండలంలోని రేగడిమైలారం బసవణ్ణ దేవాలయంలో మండల వీరశైవ సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.అనంతరం బసవేశ్వరుని చిత్రపటానికి వీరశైవ సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు నివాళలులు అర్పిం చారు. బసవేశ్వరుని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీ టీసీ జగదీశ్, వీరశైవ సంఘం నాయకులు పాల్గొన్నారు. దుద్యాల మండల కేంద్రంలో వీరశైవ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వర జయం తిని నిర్వహించారు. సమాజహితం కోసం పాటుపడిన మహోన్న తమైన వ్యక్తి బసవేశ్వరుడని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ పట్టణం లోని మహాదేవుని ఆలయంలో మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకను వీరశైవ సంఘం సభ్యులు, భక్తులు బసవేశ్వరుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో అధికారుల సిబ్బందితో పాటు వీరశైవ సంఘం సభ్యులు బసవ జయంతిని జరుపుకున్నారు. మండలంలోని రావులపల్లి గ్రామ కూడలిలో బసవేశ్వర విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ కమీషనర్ బలరాం, మండల వీరశైవ సమాజం అధ్యక్షులు గంతల వీర సంగప్ప, పట్టణ అధ్యక్షులు శాంతుకుమార్, గౌరవ అధ్యక్షులు బస్వ రాజ్, వైస్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, గడ్డం చంద్రశేఖర్, సర్వేశ్, శ్రీశైలం, జగదీశ్వర్, నందారం రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా చూసుకోవాలి

కులకచర్ల, మే 10 : కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తడవకుండాచూసుకోవాలని కులకచర్ల ఏపీఎం శోభ అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల పరిధిలోని సాల్వీడ్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లుకు పంపించాలని సూచించారు. వర్షాలు ప్రారంభమవుతున్న తరుణంలో రైతుల నుంచి వీలైనంత త్వరగా ధాన్యాన్ని సేకరించాలని సూచించారు. ఈ సందర్భం గా కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు చేస్తున్న ఓపీఎంఎస్ ఆన్‌లైన్ ఎంట్రీని, పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీసీ గణేశ్, వీవోఏ రమేశ్, గ్రామ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏపీఎం శోభ


బొంరాస్‌పేట : బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా చౌదర్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ధారూరు: దోర్నాల్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కులకచర్ల: చౌడాపూర్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని గెలుపుకోసం ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.